


# నవభూమి వరంగల్

అనుబంధం

25 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజీలు:7

www.epaper.navabhoomi.in


### మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు

# ఘనంగా చేపట్టాలి

- శ్రీ సిద్దేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలను సమకూర్చాలి
- భక్తులకు ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు నిర్వహించాలి
- జిల్లాఅదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 24** శ్రీ సిద్దేశ్వర స్వామి జాతరకు వచ్చే భక్తులకు సకల.సౌకర్యాలను సమకూర్చాలని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా పోలీస్ శాఖ భారీబందోబస్తును నిర్వ హించాలని అధికారులను జిల్ల అదనపు కలెక్టర్ (రెవెన్యూ)రోహిత్ సింగ్ ఆదేశించారు సోమవారం మహాశివరాత్రి జాతరను పురస్కరించుకొని జిల్లాలోని బచ్చన్నపేట మండలం కొడవటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానంలో జరిగే శివ పార్వతుల కళ్యాణం ఏర్పాట్లను ఏసిపి పండరి నితిన్ చేతన్తో కలిసి అదనపు కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను పర్య వేక్షించారు.ఆలయకార్య నిర్వహణ అధికారి వంశీ ఆధ్వర్యంలో తాగునీరు మరుగుదొడ్లు పార్కింగ్ ప్రదేశాలు శానిటేషన్ పనులను సమీక్షిస్తూ భక్తులను రద్దీనిదృష్టిలోపెట్టుకొని సౌకర్యాలను మెరుగుపరిస్తూ ఎటువంటి ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు.కళ్యాణ మండపం ప్రదేశాన్ని పరిశీలిస్తూ శివ కళ్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంక రించాలన్నారు.దేవాలయ ప్రాంగణంలో వాహనాలను నిలుపుదలచేయనీయరాదని పోలీసు అధికారులకు సూచిస్తూ భక్తుల రద్దీనిక్రమబద్ధీకరించాలన్నారు. అంతకుముందు శ్రీ సిద్దేశ్వర స్వామిని అధికారులు దర్శించుకోగా ఆలయ పండితులు ఆశీర్వచనం అందజేసి శాలువాలతో సత్కరించారు తీర్థప్రసాదాలు అందజేశారు.అదనపు కలెక్టర్ వెంట ఆర్డీవో గోపి రామ్ తాసిల్దార్ ప్రకాశ్రావు సీఐ దేవస్థానం చైర్మన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో ఘనంగా దుద్దిల్ల శ్రీనుబాబు

# జన్మదిన వేడుకలు



### జర్నలిస్టులకు ప్రమాద భీమా కల్పించాలని

# జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం

- టీయుడబ్ల్యుజే జిల్లా అధ్యక్షులు క్యాతం సతీశ్,కార్యదర్శి సామంతుల శ్యామ్





**భూపాలపల్లి,ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పని చేస్తున్న ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు లందరికి ప్రమాద భీమా పాలసీ చేపించవలసింది గా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు క్యాతం సతీష్,సామంతుల శ్యామ్ ల ఆధ్వర్యంలో సోమవారం రోజున వినతిపత్రాన్ని అందజేశారు.వార్తల సేకరణ కోసం నిరంతరం తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా పని చేస్తున్న జర్నలిస్టు లందరికి ప్రమాద భీమా పాలసీ చేపించించడం కోసం జిల్లా కలెక్టర్ బడ్జెట్ నుండి నిధులు కేటాయించి,కలెక్టర్ చేతుల మీదుగా జిల్లాలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టు లందరికి ప్రమాద భీమా పత్రాలను అందించ వలసిందిగా కలెక్టర్ కు వినతిపత్రం అందించినట్లు తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయు) భూపాలపల్లి జిల్లా కమిటీ పక్షాన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్,రాష్ట్ర ఈసీ మెంబర్ విజయ్,ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు తడక సుధాకర్, టెంజు జిల్లా అధ్యక్షుడు కొంకల సాంబయ్య,సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సమ్మయ్య గౌడ్, జర్నలిస్టులు సాంబయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో నిరుద్యోగుల కొరకు పోరాడే వారినే గెలిపిద్దాం

## నీతి,నిజాయతీగా ఉండే వారికే ఓటు వేయాలి.సామాజిక కార్యకర్త పీక కిరణ్



**కాటారం,ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో పత్రిక విలేకరుల సమావేశంలో సోమవారం రోజున సామాజిక కార్యకర్త పీక కిరణ్ మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో కరీంనగర్,నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగబోతున్న సందర్బంగా పట్టభద్రుల సమస్యల పై పోరాడే వారిని,పట్టభద్రుల,నిరుద్యోగులకు అండగ ఉండేవారిని గెలిపించాలని పట్టభద్రుల ఓటర్లకు పీక కిరణ్ పిలుపునిచ్చారు.కాటారం సబ్ డివిజన్ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఏకం కావాలని అన్నారు.అగ్రవర్ణాలకు,అణగారిన వర్గాలకు జరుగుతున్న పోరాటంగా ఎన్నికలను గుర్తించాలని అన్నారు.విద్యా వ్యాపార రంగాలలో కోట్ల రూపాయలను దండుకున్న దళారులు ఓట్ల కోసం తిరుగు తున్నారని,పట్టభద్రులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.అపార మైన విద్యా వేత్తను,జ్ఞానిగా పేరున్న వారిని మాత్రమే గెలిపించాలని స్పష్టం చేశారు.విద్యను వ్యాపారం చేసే వారు ఎమ్మెల్సి గా గెలిస్తే చదువు కునే పరిస్థితులు ఇక ఉండవు అని అన్నారు. విద్యావ్యవస్థ ను బలోపేతం చేసేవారిని, నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలకు ఉచిత కోచింగ్ సెంటర్లను,జాబ్ మేళలను ఏర్పాటు చేయాలన్నారు.పట్టభద్రులైన ప్రైవేట్ ఉద్యోగుల ప్రాధమిక అవసరాలైన కనీసం వేతనం,ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించే వారిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు.నీతికి నిజాయితికి కట్టు బడి ఉండే వారికీ ఓటు వేయాలని ప్రతి ఒక్కరు ఓటు ఉన్న వారు ఫిబ్రవరి 27 న ఓటు హక్కు వినియోగించు కోవాలి అని పీక కిరణ్ పట్టభద్రుల ఓటర్ లకు పిలుపునిచ్చారు.

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా దుదిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

**మహాముత్తారం ఫిబ్రవరి24 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసిన అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు, స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు దుద్ధిల్ల శ్రీనుబాబు జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, మండల పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండగొర్ల అశోక్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, మాజీ కోఆప్షన్ నెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ అట్టెం రమేష్, మండల పార్టీ ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, సెక్రెటరీ మోత్కూర్ రవి, ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, మహాముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు లింగమల్ల రాజయ్య, సీనియర్ నాయకులు సుదాటి సుగుణాకర్ రావు, తాటి లచ్చయ్య, నిమ్మగూడెం మాజీ ఉపసర్పంచ్ జనగాం అజయ్, బిలుగు తిరుపతి, మాజీ వార్డ్ మెంబర్ దామరకుంట తిరుపతి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, నీలాల రాజు, గజ్జల నరేష్, పుట్టల మల్లయ్య, గంధం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కేంద్రంలో ఘనంగా

# దుద్దిల్ల శ్రీనుబాబు జన్మదిన వేడుకలు

- 50 కేజీల భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసిన యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు
- మంథని నియోజక వర్గ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి దుద్దిల్ల శ్రీనుబాబు
- కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి

**కాటారం,ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కాంగ్రెస్ పార్టీ,యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు యొక్క జన్మదిన వేడుకలను సోమవారం రోజున ఘనంగా నిర్వహించారు.సోమవారం రోజున అందరి ప్రియతమ నాయకులు శ్రీనుబాబు పుట్టిన రోజును పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో 50 కేజీల భారీ కేక్ కట్ చేసి శ్రీనుబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేసారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీ శ్రీపాదరావు గారి నాలుగవ కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు శ్రీనుబాబు కు మండల కాంగ్రెస్ పార్టీ తరుపున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.తండ్రి శ్రీపాద రావు గారి ఆశయ సాధన కొరకు నిరంతరం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కు అభినవ లక్ష్మణు డిగా అన్నకి అనునిత్యం తోడుగా ఉండి ప్రజలకి అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను తీరుస్తూ ఆపద్బాంధవుడిగా మంథని నియోజకవర్గ ప్రజల హృదయాలలో శాశ్వతంగా నిలిచిన వ్యక్తి శ్రీనుబాబు అని కొని యాడారు.మంథని ప్రాంత ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా భావించి వారి జీవితాలలో వెలుగులు నింపడానికి అనునిత్యం కృషి చేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, శ్రీను బాబు ల వెంట నడుస్తూ వారి గెలుపు ఓటమి లలో తోడు ఉంటామని తెలియ జేస్తూ మరోసారి శ్రీనుబాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.శ్రీనుబాబు,వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో,సుఖశాంతులతో, అష్ట ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని అన్నారు.ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.





## మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో

# నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలి

- రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్‌కు వినతిపత్రం అందజేసిన
- బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి,కాగ్రెస్ నేత శంతన్ రామరాజు

**మహబూబాబాద్ ,నవభూమి జిల్లా ప్రతినిధి :-** మహబూబాబాద్ జిల్లా కేంద్రం గుండా నూతనంగా నిర్మాణం చేస్తున్న మూడో రైల్వే లైన్ కు అనుసంధానంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్ శ్రీనివాస సెంటర్ వైపు నాలుగో నంబర్ ఫ్లాట్ ఫారం నిర్మించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు రైల్వే అధికారులకు విజ్ఞప్తి చేశారు. సోమవారంనాడు రైల్వే నిర్మాణపనుల పర్యవేక్షణలో భాగంగా మానుకోటకు వచ్చిన రైల్వే కన్ స్ట్రక్షన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ గంటా శ్రీనివాస్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ వెస్ట్ బుకింగ్ ముఖద్వారం కోర్టు సెంటర్ వైపు ఏర్పాటు చేయాలనీ,రైల్వే మూడో లైన్ కు మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో నాలుగో ఫ్లాట్ ఫారం తప్పనిసరిగా నిర్మించాల్సిందే అని పునరుద్ఘాటించారు. ప్రస్తుతం ఉన్న రెండు ఫ్లాట్ ఫారాలకు అదనంగా నాలుగో ఫ్లాట్ ఫారం నిర్మించకుంటే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. శ్రీనివాస్ టాకీస్ వైపు కేవలం 120మీటర్ల బేబీ ఫ్లాట్ ఫారం మాత్రమే నిర్మించి దీనికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా మూడో నంబర్ ఫ్లాట్ ఫారం పై రైలు ఎక్కాల్సి ఉంటుందని అన్నారు. వాస్తవానికి 600 మీటర్ల పైగా ఫ్లాట్ ఫారం అవసరం ఉంటుందన్నారు. వరంగల్ తరహాలో పూర్తిస్థాయి ఫ్లాట్ ఫారం ఉంటేనే పిల్లలు, వృద్ధులు, గర్భిణీలకు ఇబ్బందులు తలెత్తవన్నారు. రోజూ వేలాదిమంది ప్రయాణికులు, లక్షలాది రూపాయల ఆదాయంతో అత్యంత రద్దీగా ఉన్న స్టేషన్లో పూర్తిస్థాయి మౌళికవసతుల కల్పన అత్యవసరం అని అన్నారు. అసలీ సమస్యపై పట్టణ ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో ప్రశ్నించేవారు లేక రైల్వే అధికారులు తమపని తాము చేసుకుంటూ పోతున్నారని విచారం వ్యక్తంచేశారు. ఇప్పుడు మేల్కొకుంటే.. భవిష్యత్తులో మనకష్టాలకు మనమే కరణమవుతామని హెచ్చరించారు.రెండునిమిషాలు ఆగే ట్రైన్ ఎక్కాలంటే చివరి సెకన్లలో అయినా ఎక్కే అవకాశం కేవలం నాలుగో ఫ్లాట్ ఫారం ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. అలాగె ట్రైన్ వస్తే శ్రీనివాస్ టాకీస్ ఏరియాలో విపరీతమైన రద్దీ ఉంటుందని అదనపు ఫ్లాట్ ఫారం వస్తే ఆఫీసర్స్ క్లబ్ దగ్గర కూడా ఒక గేటు పెడితే ఫలితం ఉంటుందన్నారు. అదనపు ఫుట్ ఓవర్ బ్రిడ్జితో పాటు లిఫ్టులు, ఎస్కలేటర్లు కూడా అవసరమే అన్నారు. ముమ్ముందు మరిన్ని రైళ్లు ఆగే అవకాశం ఉన్నందున ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అమృత్ భారత్ స్టేషన్ గా ఉన్న మహబూబాబాద్ రైల్వేస్టేషన్ కు నాలుగో ఫ్లాట్ ఫారం ఉంటేనే పరిపూర్ణంగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సామాజిక ఉద్యమ నాయకులు సోమారపు వీరస్వామితో పాటు రైల్వే అధికారులు కోడారి రాధాకృష్ణ, రణదీర్ తదితరులు ఉన్నారు.



## విశ్రాంత వైద్య ఉద్యోగికి ఆత్మీయ సమ్మేళనం



**కాటారం,ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:**కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 30 సంవత్సరాల కిందట పాతికేళ్లు ఉద్యోగ విధులు నిర్వర్తించిన విశ్రాంత ఉద్యోగి వేదంగి మోహన్ రావు కు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.సోమవారం కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని డాక్టర్ మౌనిక, డాక్టర్ హారిక లు మోహన్ రావు ను ఘనంగా శాలువాతో సత్కరించారు.30 ఏళ్ల కిందట పాతిక సంవత్సరాలు హెల్త్ అసిస్టెంట్ నుంచి హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ పొందిన మోహనరావు 30 సంవత్సరాల తర్వాత కాటారం ను సందర్శించిన సందర్భంగా పుర ప్రముఖులు సన్మానం చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.ఈ సంధర్భంగా మోహన్ రావు పని చేసిన కాలంలోని అప్పటి ఉద్యోగస్తుల ఇండ్ల లోకి వెళ్లి ఆత్మీయ పలక రింపులు చేసారు.ఆనాటి మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మోహన్ రావు కుమారులు గౌతమ్ రావు,నరేందర్ రావు, రాజేశ్వరరావు,కూతురు విజయ భారతి మిత్ర బృందం గాదె రమేష్, పెండ్యాల శ్రీరాములు,బట్టి రతన్ సింగ్,బొడ్డు బాబు, బీరెల్లి అంజయ్య,మద్ది రవికుమార్,బొక్కల ప్రభాకర్ రెడ్డి,మేకల సమ్మయ్య, తోట రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి సోమేశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్‌కు ఆహ్వాన పత్రిక

### పాలకుర్తి దేవస్థాన ఆలయ ఈఓ మోహన్ బాబు.



**పాలకుర్తి నవభూమి 24** ఈ నెల 26న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోని సోమేశ్వరాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో ఆలయ ఈఓ మోహన్ బాబు, అర్చకులు డీవీఎస్ శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్యలు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ను శాలువాతో సత్కరించి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జనగాం, స్టే ఘనపూర్ ఆర్డీవోలు గోపీరాం, డీఎస్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే ఆదేశాలకు

# స్పందించిన ఉన్నత అధికారులు

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 24** పాలకుర్తి శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాలకు ఎట్టకేలకు ఇర్రిగేషన్ శాఖ ఉన్నతాధికారులు సోమవారం స్పందించారు.శాసన సభ్యులు మామిడాల యశస్విని రెడ్డి ఇటీవల ఇర్రిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. ఈసంభాషణలో వారు పాలకుర్తి నియోజకవర్గంలోని లి%శీ%గాల ఘనపూర్ మండలంలోనీ శ్రీమన్నారాయణ పురం గ్రామంలో కెనాల్ క్లీనింగ్ పనులను ప్రారంభించాలనిఅధికారులనుఆదేశించారు.కెనాల్ ద్వారా సాగునీరు నవాబ్ పేట రిజర్వాయర్కి చేరుతుందని, అక్కడి నుండి దేవరుప్పుల మండలంలో పలు గ్రామాలకు కూడా సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు ఈపనులను పర్యవేక్షణకై పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మండల నాయకులతో కలిసి పనులను పరిశీలించారు..ఈసందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల పాలకుర్తి ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడిన విషయం తెలుసునన్నారు.కానీ కొందరు కావాలనే అక్కడికి చేరుకొని అధికారులతో మాట్లాడినట్టు చెప్పుతూ రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారు అని మండిపడ్డారు., అధికారంలో ఉన్నప్పుడు చెయ్యలేని పనులను ఇప్పుడు ఎలా అధికారులతో మాట్లాడి చెప్తున్నారు? అని ప్రశ్నించారు?వారు ప్రజల కోసం నిజమైన సేవలు



చేయకుండా, ఇతరులు చేస్తున్న పనులను ఉపయోగించి మోసం చేసే విధానాన్ని తప్పుపట్టారు. ప్రజలను మోసం చేయడం కాకుండా, ఇప్పుడు డబ్బులు కొట్టడమే వారి లక్ష్యంగా మారిపోయిందని తీవ్రంగాహెచ్చరిస్తూ,మండిపడ్డారు.ఈకార్యక్రమంలో అధికారులు,నాయకులు కార్యకర్తలు,పాల్గొన్నారు.

### మాన్యపు భుజెందర్‌కు జాతీయ సాహితీ ప్రతిభ

# పురస్కారంతో పాటు ఘనంగా సన్మానం

◆ కవి, కళాకారుడు పోతన సాహిత్యకళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజెందర్

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 24** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రం బమ్మెర గ్రామ వాసి కవి,కళాకారుడు పోతన సాహిత్యకళా వేదిక అధ్యక్షులు మాన్యపు భుజేందర్‌కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ప్రక్కన అల్లూరి సీత రామరాజు జిల్లాలోని ఎటపాక రాజ్ పాల్ ఇంజనిరింగ్ కళాశాలలో ఆదివారం అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో..భద్రాద్రి కవితోత్సవం జాతీయ పండుగను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆంధ్రాలోని అల్లూరి సీతారామరాజు జిల్లాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శ్రీశ్రీ కళావేదిక 144వ అంతర్జాతీయ శతాధిక కవి సమ్మేళనంలో మాన్యపు భుజే%శీ%దర్ పాల్గొని,నవ సమాజ నిర్మాణానికై నే వెలుగు రేఖనై పల్లవిస్తాను అనే కవితను చదవగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమ%శీ%డ ప్రతాప్, జాతీయ అధ్యక్షురాలు చిట్టె లలిత, జాతీయ కన్వీనర్ కొల్లి రామావతి, ప్రముఖ తెలంగాణ కవి తాళ్లూరి పంచాక్షరయ్య, రాజ్ పాల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వరలక్ష్మి, భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి టి పార్థసారథి, భద్రాచలం ఎస్పి ప్రీతం మొదలగు పెద్దల చేతుల మీదుగా జాతీయ సాహితీ ప్రతిభా పురస్కారం భుజే%శీ%దర్ అందుకున్నారు.ప్రశంసా పత్రం, మెమెంటో అందించి పూలమాల, శాలువాతో ఘనంగా భుజే%శీ%దర్ ను సన్మానించి



సత్కరించారు.జాతీయ కవి సమ్మేళనానికి ఆంధ్ర, తెలంగాణ, ఒరిస్సా, ఛత్తీస్గడ్ రాష్ట్రాలకు చెందిన కవులు సాహితీవేత్తలు పాల్గొన్నారు. జాతీయ సాహితీ ప్రతిభా పురస్కారం అందుకున్నందుకు భుజేందర్ ను పలువురు కవులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసి ప్రశంసించారు.

# జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీసు న్యాయవాదులతో సమీక్షించిన జడ్జి

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 24** జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ చైర్మన్ ప్రధాన న్యాయమూర్తి డి రవీంద్ర శర్మ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి ,సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 8వతేదిన జరగబోయే జాతీయ లోక్‌అదాలత్కు సంబంధించిన న్యాయవాదులు పోలీసు అధికారులతో విడివిడిగా సమావేశాన్ని నిర్వహించారు.ఈసంధర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ,వచ్చే నెల8వ తేదిన జరుగు బోయే జాతీయ లోక్ అదాలత్ నూ ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ తెలిపారు.రాజీపడ్డ క్రిమినల్ సివిల్ కేసులో న్యాయవాదులతో పాటు కక్షదారులు సామ రస్యంగా ఎక్కువ మొత్తంలో సెటిల్ చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈసమావేశంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎలగందుల చంద్ర ఋషి, మాట్లాడుతూ, జనగామ నుండి న్యాయ వాదులు ఎక్కువమొత్తంలో ఈలోక్ ఆదాలత్తో సెటిల్ చేసుకుంటామని తెలియ జేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఈ సుచరిత, ,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి జి శశి, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, గవర్నమెంట్ లీడర్స్ ,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ ,ఏజీపీలో తదితరులు పాల్గొన్నారు అదేవిధంగా పోలీస్ ఆఫీసర్లతో జరిగిన సమావేశంలో డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ తరఫునుండి ఎక్కువ క్రిమినల్ కేసులలో కక్ష దారులు సామరస్యంగా పరిష్కరించుకునే విధంగా పోలీస్ వారు సహకరిస్తారని తెలియజేశారు.ఈకార్యక్రమంలొ ఏసిపి, పిసి నితిన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ హరిచంద్ర ప్రసాద్,ఏసిపిలు ఎస్హెచ్వోలు పాల్గొన్నారు



# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

- పోలింగ్ విధుల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
- పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లకు శిక్షణా కార్యక్రమం
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 24** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు సంబంధించిన పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషాషేక్ అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ విధానంపై ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, తహసీల్దార్లకు రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని (12) పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలను నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈమేరకు అన్ని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్లు సందర్శించి, మూత్రశాలలు, విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటయ్యేలా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలను నిర్వహించాలని ఆన్నారు. ఓటింగ్ గోప్యతను ఖచ్చితంగా అమలయ్యేలా చూడాలని, ఎన్నికల రోజు ముందు(ఈనెల25న)ఉదయం11గంటలకు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేస్తోన్న డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి సకాలంలో చేరుకొని, తమకు కేటాయించిన ఎన్నికల సామగ్రిని సరిచూసుకొని, ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు.ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫార్మ్లో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరువివరాలను సరిపోల్చి, ఎడమ చేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు.దివ్యాంగ ఓటర్లకు సంబంధించి.18 సంవత్సరాలు నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధితధృవీకరణనుతీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకోసారి నమోదైన ఓటింగ్ వివ రాలను పైఅధికారులకు అందజేయాలని ఆన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకుచేర్చాలన్నారు. అధికారులందరూ సమన్వయంతో తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేయాలన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరిస్తూ పకడ్బందీగా జరిగేలాచర్యలుతీసుకోవాలని, పోలింగ్ ఏజెంట్లను ఫార్మ్10ద్వారా పోలింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు,ఫార్మ్ 16, పేపర్ సీల్ అకౌంట్, పీఓ డైరీలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని, బ్యాలెట్ బాక్స్ సీలింగ్ అనేది అత్యంత ప్రాధాన్యమైందని, సీలింగ్ విధానాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలన్నారు. వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షిస్తామని వెల్లడించారు. పీఓ ఇచ్చిన వాయిలెట్ పెన్ కాకుండా ఇతర రంగుల పెన్నులు వాడితే బ్యాలెట్ చెల్లుబాటు కాదని కలెక్టర్ స్పష్టంచేశారు .అంతకు ముందు ఎన్నికలకు ముందు, పోలింగ్ సమయంలో పోల్ తర్వాత నిర్వహించ వలసిన విధులపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫార్మ్ లతో పాటు నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించి, వారిచే సాధన చేయించి, అవగాహన కల్పించారు.అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్లు నివృత్తి చేశారు.ఈశిక్షణా కార్యక్రమంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, తహసీల్దార్ లు,ఎన్నికలవిభాగం సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు భూ నిర్వాసితుల గ్రామాల్లో గ్రామ సభలు






**కాటారం,ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని వీరాపూర్,జాధురావు పేట గ్రామ పంచాయతీ లోని రఘుపల్లె గ్రామంలో సోమవారం రోజున సంబంధిత అధికారులు చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు లో బాగంగా వీరాపూర్ ట్యాంక్ బండ్ విస్తరణకు అవసరమయ్యే భూ నిర్వాసితుల నుండి గ్రామ సభలు నిర్వహించి అభ్యంతరాలు స్వీకరించారు. రఘుపల్లి లో 0-12 గుంటలు,వీరాపూర్ లో 22-04 గుంటల భూమి పై భూ నిర్వాసితుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ల్యాండ్ ఎక్విజిషన్ ఆఫీసర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్,ల్యాండ్ ఎక్విజిషన్,రీహాబిలిటేషన్ రీసెటల్ ప్రాజెక్టు భూపాలపల్లి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఇరిగేషన్ ఏఈ,కాటారం తహసీల్దార్ నాగరాజు, కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్,రెవిన్యూ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సహాయం అందించిన పోలారం ఆర్ఎంపి మంద జనార్ధన్

మహాముత్తారం ఫిబ్రవరి24 నవభూమి: మహాముత్తారం మండలం ఉట్లపల్లి గ్రామంలో ఇటివల అనారోగ్యం తో బాధపడుతూ చనిపోయిన బీసుల పెంటయ్య కుటుంబాన్ని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు, పోలారం ఆర్ఎంపి మంద జనార్ధన్ పరామర్శించి వారి కుటుంబానికి భరోసనిస్తూ 25కేజీల రైస్ బ్యాగ్ డొనేట్ చేశారు. సహాయం అందించిన ఆర్ఎంపి మంద జనార్ధన్ కు పెంటయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.








## భాజపా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 24** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో భాజపా ఆధ్వర్యంలో వరంగల్ - ఖమ్మం - నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల సన్నాహక సమావేశం సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజెపి జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి, పాలకుర్తి నియోజకవర్గ ఎంఎల్సీ ఎన్నికల ప్రభారీ శివరాజ్ యాదవ్,పాలకుర్తి నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, పాలకుర్తి, తొర్రూరు అర్బన్,రూరల్, దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి మండల అధ్యక్షులు మారం రవికుమార్, రాజేష్, రాంబాబు, పెద్ద గోని రాజు, పులిగిల్ల ఉపేందర్, నూనె అనిల్, బీజేవైయం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎనగందుల శ్రవణ్, మండల ఎన్నికల కన్వీనర్ భాస్కర్, తిరుపతి నాయక్, సంతోష్, శివ పాల్గొన్నారు.



## నిరుపేద కుటుంబానికి చేయూత

### మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు,పాలకుర్తి ఎంఈఓ పోతుగంటి నర్సయ్య



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 24** జిల్లాలోని పాలకుర్తి మండలం వల్మిడి గ్రామానికి చెందిన దండెంపల్లి నర్సయ్య ఇటీవల మరణించగా, మృతునికి 4 కుమార్తెలు, భూమి లేని నిరుపేద కుటుంబంగా భావించి వల్మిడి గ్రామస్తులతో పాటు మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సహాయంతో 42 వేల రూపాయలు ఆర్థిక సహాయం సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఉపేందర్,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం జిల్లా నూతన సెక్రెటరీగా ఎన్నికైన రేణికుంట్ల వెంకట్రాజం



**మహాముత్తారం ఫిబ్రవరి24 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన రేణికుంట్ల వెంకట్రాజం తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఫోరం హనుమకొండ జిల్లా నూతన సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఆయన ప్రస్తుతం హనుమకొండ జిల్లాలో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. హనుమకొండ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఉద్యోగ వర్గానికి సంబంధించి ఎన్నికలు నిర్వహించగా వెంకట్రాజం జిల్లా నూతన సెక్రటరీగా నియామకమయ్యారు. అనంతరం జిల్లాలోని అన్ని వర్గాల ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలియజేస్తూ సన్మానించారు. ఇట్టి ఎన్నిక తనకు మరింత బాధ్యత పెంచిందని ఉద్యోగుల సమస్యల కోసం నిరంతరం పోరాడుతూ వారి హక్కులను కాపాడుతానని వెంకట్రాజాం తెలియజేశారు. జిల్లా నూతన సెక్రెటరీగా నియామకానికి సహకరించిన ఉద్యోగులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరాటేలో ప్రతిభ కనబరిచిన దొబ్బలపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

### అభినందించిన ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

**మహాముత్తారం ఫిబ్రవరి24 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 1వ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆల్ స్టైల్స్ కరాటే చాంపియన్షిప్ 2025 టోర్నమెంటును షావోలిన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆద్వర్యంలో 23-2-25 నాడు భూపాలపల్లి జిల్లా లోని బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా ప్రారంబించారు. ఈ పోటీలలో దొబ్బలపాడు ఆదర్శ పాఠశాల నుండి క్రుతిక 9వ తరగతి మ్మొదటి బహుమతిని, సాయిమహిత 8వ తరగతి ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ భూక్య రవి మాట్లాడుతూ.. కరాటే యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం కరాటేలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ రాజబాబు, పి.ఇ.టి తిరుపతి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పాలకుర్తి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కలెక్టర్‌కు ఆహ్వాన పత్రికను అందజేత



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 24** ఈనెల 26న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పాలకుర్తి నియోజక వర్గపరిధిలోని సోమేశ్వర లక్ష్మి నరసింహస్వామీ ఆలయంలో జరుగనున్న బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను సోమవారం ఆలయ ఈఓ మోహన్ బాబు, అర్చకులు డీవీఎస్ శర్మ, సూపరింటెండెంట్ వెంకటయ్యలు మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి, మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఏర్పాట్లు



**కాటారం,ఫిబ్రవరి 24 నవ భూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో వెలిసిన కాశీ కేదారేశ్వర స్వామి వారికి 26/2/2025 బుధవారం రోజున మహా శివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించ బడుననని,ఆలయ ఆవరణలో ఏర్పాట్లు చేస్తున్నాం అని ఆలయ పూజారి తెలిపారు.మహా శివరాత్రి నీ పురస్కరించుకొని బుధవారం రోజున ఉదయం ఆరు గంటల నుండి సాయంకాలం 5 గంటల వరకు శ్రీ కాశీ కేదారేశ్వర స్వామి వారికి రుద్రాభిషేకం చేయబడునని, సాయంకాలం ఐదు గంటల 30 నిమిషాలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహొత్సవం వైభవంగా నిర్వహించ బడునని,రాత్రి 8 గంటలకు ఏకాదశి రుద్రాభిషేకం సహస్రనామార్చన,అలాగే రాత్రి 11:50 నుండి లింగోద్వకాలంలో బిల్వార్చన మంగళహారతి మంత్ర పుష్పము తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచన కార్యక్రమం కలదని,కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాశీ కేదారేశ్వర స్వామి వారి దత్తాత్రేయ స్వామి వారి సంపూర్ణ అనుగ్రహాన్ని పొందగలరని ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఒక ప్రకటనలో తెలియ జేసాడు.అదేవిధంగా సాయంకాలం 7:30 నుండి భజన కార్యక్రమము కూడా ఉంటుందని భజన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహా శివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామిబ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించిన కలెక్టర్

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 24** జిల్లాలోని చిల్పూర్ మండల పరిధిలో మార్చ్6నుంచి 14వ తేదీ వరకు చిలుపూర్ గుట్టపై వెలసిన శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్న నేపథ్యంలో సోమవారం సమీకృత కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో బ్రహ్మోత్సవాల గోడపత్రికలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆవిష్కరించారు.అంతకుముందు ఆలయఅర్చకుల మంత్రోచ్ఛరణలతో కలెక్టర్ను ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న,ఆర్డీవోలుగోపీరాం, వెంకన్న,డీపీఓ స్వరూప, డీఎస్సీడీఓ విక్రమ్, డీవైఎస్ఓ వెంకట్రెడ్డి,దేవాలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.



## ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 24** ధరణి పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.సోమవారం, సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపుకలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ తహసీల్దార్లతో ధరణి పెండింగ్ దరఖాస్తులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ధరణి పెండింగ్ ధరఖాస్తులో వివిధ మాడ్యూల్స్ లలోని అంశాలపై మండలాల వారీగా క్షుణ్ణంగా చర్చించి, ఆయా పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కారించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వివిధ మాడ్యూల్స్ కింద దాఖలైన పెండింగ్ ధరఖాస్తులనుపరిశీలించి నివేదికలు సమర్పించాలని, రోజూవారీ లక్ష్యాన్ని నిర్దేశించుకొని పెండింగ్ ధరఖాస్తు ప్రక్రియలను వేగవంతంతో వెంటనే పూర్తి చేయాలని సూచించారు.ఈసమీక్ష సమావేశంలో ఆర్డీవో గోపీరాం, తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి.

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

**మహాముత్తారం ఫిబ్రవరి24 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి గారి ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ , కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ అధినేత డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి మద్దతుగా దొబ్బలపాడు మోడల్ స్కూల్ మరియు మాదారం పాఠశాలలో ఉపాధ్యాయ పట్టుబద్రులని కలిసి డాక్టర్ వుట్కూరు నరేందర్ రెడ్డి గారికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లు, మాజీ కోఆప్షన్ మెంబర్ నజీర్ ఖాన్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మేకల మల్లయ్య, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కొండగొర్ల అశోక్, మహాముత్తారం గ్రామ శాఖ అధ్యక్షుడు లింగమళ్ల రాజయ్య, పెగడపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు రామగిరి రాజయ్య, స్తంభంపల్లి పీపీ గ్రామ శాఖ అధ్యక్షుడు జంగిడి రాజేష్, మండల ప్రచార కమిటీ కార్యదర్శి చకినాల రాజు, సుదాటి సుగుణాకర్ రావు, చిటూరి అశోక్, యువజన కాంగ్రెస్ నాయకులు మారుపాక రాజేంద్రప్రసాద్, వావిళ్ళ రవి, గుండాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం ఢిల్లీ పోతరో.. మోదీ కాళ్లు పట్టుకుంటారో.. మిర్చికి మాత్రం మద్ధతు ధర సాధించాలి

## కేసముద్రం మిర్చి యార్డును సందర్శించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితలి

**మహబూబాబాద్ ,నవభూమి జిల్లా బ్యూరో:-** ముఖ్యమంత్రి ఢిల్లీ పోతారా... ప్రధాని మోదీ కాళ్లు పట్టుకుంటారా... ఏం చేస్తారో మాకు సంబంధం లేదు. కానీ కచ్చితంగా రూ. 25 వేల మద్ధతు ధర సాధించాల్సిందే అని డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో కూడా మిర్చి ధరలు తగ్గగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి లొల్లి లొల్లి చేశారని, ఇక్కడ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఒక మాట కూడా మాట్లాడడం లేదని విమర్శించారు. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత కేసముంద్రం మిర్చి యార్డును సందర్శించారు. కష్టాలను, ఇబ్బందులు, మిర్చి ధరల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడే మాట్లాడుతూ...ధరలు తగ్గి రాష్ట్రవ్యాప్తంగా మిర్చి రైతులంతా ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతేడాది క్వింటాలు మిర్చి ధర రూ. 25 వేలు ఉండగా... అది ఈ సారి రూ. 11 వేలకు పడిపోయిందని తెలిపారు. రైతులకు గిట్టుబాటు కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. ఒక ఎకరా మిర్చి పంట సాగు చేయడానికి రూ. 2-3 లక్షలు ఖర్చువుతుందని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే గిట్టుబాటు ధరను కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిర్చితో పాటు కూడా పసుపు కూడా గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.మహబూబాబాద్ - కేసముద్రం ప్రాంతానికి చెందిన మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ఎప్పుడూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చుట్టే ఉంటారని, ఓటుకు నోటు కేసులో కూడా ఒకరు ఏ1, మరొకరు ఏ3గా ఉన్నారని, అయినా కూడా మిర్చి రైతుల కష్టాలు సీఎంకు చెప్పడానికి వేం నరేందర్ రెడ్డికి ఒక్క నిమిషం దొరకడం లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ గారు నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని చెప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు నీళ్లు ఇవ్వడం లేదని, దాంతో మహబూబాబాద్ ప్రాంతంలో 3 లక్షల ఎకరాలు ఎండిపోయాయని చెప్పారు. ఈ ఏడాది నీళ్లు విడుదల చేయాల్సిందేనని, లేదంటే రైతుల తరఫున తాము పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ప్రకటించారు.







# స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు కొరకు ప్రజావాణిలో వినతి పత్రం



**(శ్రీరంగాపురం- నవభూమి) ఫిబ్రవరి 24** మండల పరిధిలోని కంబాలాపురం గ్రామం నుండి కంచిరావు పల్లి వెళ్లే రోడ్ లో తరుచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు, వాహనాల వేగం ఒక కారణం అని ఆలోచించిన శ్రీరంగాపూర్ ఎస్సి ఫెడరేషన్ సభ్యులు ఈ రోజు కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో వినతి పత్రం ఇచ్చి,రోడ్లు మరియు భవనాల శాఖ డిఇ నర్సింహా రెడ్డితో చర్చించి కంబాలాపూర్ గ్రామం దగ్గర స్పీడ్ బ్రేకర్లు మరియు ప్రమాద సూచికలను ఏర్పాటు చేసి, ప్రజలు ప్రమాదాలా బారిన పడకుండా చూడాలని కోరడమైనది. వారు సానుకూలంగా స్పందించడం జరిగింది.ఈ సందర్భంగా వాహనదారులు కూడ మద్యం సేవించి వాహనాలు నడపారాదని, శ్రీ రంగాపూర్ ఎస్సి ఫెడరేషన్ సభ్యులు పత్రిక ప్రకటనలో ప్రజలను కోరడమైనది.ఈ కార్యక్రమం లో ఎస్సి ఫెడరేషన్ వనపర్తి జిల్లా కన్వీనర్ రమేష్, శ్రీ రంగాపురం మండల కార్యదర్శి లక్ష్మణ్, శ్రీ రంగాపురం టౌన్ కన్వీనర్ చంద్రయ్య, మరియు ఎస్సి ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టు చీర కార్యక్రమంలో పాల్గొన్నా మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి



**(శ్రీరంగాపూర్-నవభూమి) ఫిబ్రవరి 24** మండలపరిధిలోని వెంకటాపురం గ్రామం మాజీ సర్పంచ్ లికుమ్మరి నాగన్నలి మనుమరాళు లిచిరంజీవి అంజలి,గీతామాధురి, తేజశ్రీలి ల లిపుట్టు చీర కార్యక్రమంలోలి మండల కాంగ్రెస్ నాయకులు లిబీరం రాజశేఖర్ రెడ్డిలి పాల్గొనడం జరిగింది.వారి వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లికొండయ్యగారి వెంకటయ్య,లి మండల ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు లిఈరపోగు కురుమూర్తి,లి మాజీ సర్పంచ్ లికుమ్మరి నాగన్న,లి జర్నలిస్ట్ లిశంకర్ నాయుడు,ప్రసన్నకుమార్,విజయ్ కుమార్,ఆనందు, దశరథం, రాముగౌడు,గోపాల్లి,లికుమ్మరి నరేష్లి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నివారణకు

# కట్టుదిట్టమైన చర్యలు

◆ **వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపు**

**వనపర్తి నవభూమి:** బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పిలుపునిచ్చారు. 2015 జనవరి 22న 'బేటీ బచావో- బేటీ పడావో'కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించి పదేండ్లు పూర్తయిన సందర్భంగా గత నెల 22 నుంచి మార్చి ఎనిమిదో తేదీ వరకూ మహిళా సాధికారత- అమ్మాయిల సంరక్షణ అనే అంశంపై జిల్లాలో అవగాహనా కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షతన జిల్లా స్థాయి సమన్వయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాల్య వివాహాలు పూర్తిగా అరికట్టడంతోపాటు అమ్మాయిలకు రక్తహీనత నుండి విముక్తి కల్పించి మంచి విద్యాభ్యాసం అందించాలన్నారు.జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే ఎవరైనా సరే వెంటనే '1098' అనే టోల్ ఫ్రీ నంబర్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులతోపాటు పెండ్లికి సహకరించే వారిపై, పెండ్లి చేసే అర్చకుడు/ ఖాజీ/ పాస్టర్‌లపై కేసులు నమోదు చేస్తామన్నారు. అవసరం అయితే వారిని బైండోవర్ చేస్తామని హెచ్చరించారు.జిల్లాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 888 మంది మహిళలు మాత్రమే ఉన్నారని కలెక్టర్ ఆదర్శ్ సురభి చెప్పారు. స్త్రీ, పురుషుల మధ్య అంతరాన్ని క్రమంగా తగ్గించేందుకు ప్రయత్నించాలని అధికారులను ఆదేశించారు. అమ్మాయిల్లో రక్తహీనతను పారద్రోలడానికి వైద్య శాఖ, సంక్షేమ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సరైన ఎదుగుదల లేఇన చిన్న పిల్లలను ఎన్ఆర్‌సీ సెంటర్‌కు పంపాలని కోరారు.అమ్మాయిల చదువులు, పెండ్లి కోసం కేంద్ర ప్రభుత్వం సుకన్య సమృద్ధి యోజన పథకం తెచ్చిందని ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రతి అమ్మాయి పేరున తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకం కింద ప్రతి నెలా కొంత మొత్తం జమ చేస్తే అమ్మాయి యుక్త వయస్సు వచ్చేనాటికి ప్రతి ఏటా 8.6 శాతం వడ్డీతో కలిపి ఇస్తారని ఇది చాలా పెద్ద మొత్తం వస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రతి తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకం సద్వినియోగం చేసుకుని తమ అమ్మాయిల ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని కోరారు. అనంతరం బేటి బచావో బేటి పడావో ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జీ. వెంకటేశ్వర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ కే ఉమామహేశ్వర రావు, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, డీసీపీఓ ఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# గొల్లపూడి వారి వివాహ రిసెప్షన్‌లో మంత్రి తుమ్మల

## ఆశీర్వదించిన ఎమ్మెల్యేలు కూనంనేని, కోరం, జారె



**పాల్వంచ టౌన్ ఫిబ్రవరి 24 నవభూమి ప్రతినిధి:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పేరున్న కృష్ణవేణి – త్రివేణి విద్యా సంస్థల వారి వివాహ రిసెప్షన్ సోమవారం పాల్వంచ సుగుణా గార్డెన్స్ లో ఘనంగా జరిగింది. విద్యా సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ – రాధారాణి ల కుమారుడు వీర వేంకట రాకేష్ వివాహం లక్ష్మీ ప్రణీత తో ఆదివారం ఉదయం గుంటూరు జిల్లా మంగళగిరిలో ఘనంగా జరిగింది. సోమవారం రాత్రి పాల్వంచలో రిసెప్షన్ జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం గొల్లపూడి జగదీష్ ఇంటికి వెళ్ళి వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి తుమ్మల కు జగదీష్ కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. వివాహానికి ముందు మరో మంత్రి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా గొల్లపూడి జగదీష్ ఇంటికి వచ్చి వరుడు రాకేష్ ను ఆశీర్వదించారు. రాత్రి సుగుణా గార్డెన్స్ లో జరిగిన వివాహ రిసెప్షన్ కి కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఎం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే బాణోత్తదితరులు హరిప్రియ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు, నాయకులు సాయిబాబా, బి.వెంకట్, అన్నవరపు కనకయ్య, కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ, ఇల్లెందు మున్సిపల్ మాజీ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలువురు విద్యా సంస్థల అధినేతలు, పలువురు డాక్టర్ లు, నవభూమి దినపత్రిక స్టేట్ బ్యూరో చీఫ్ తుమ్మలపల్లి ప్రసాద్ తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కృష్ణవేణి – త్రివేణి విద్యా సంస్థల యాజమాన్య భాగస్వాములు మాచవరపు కోటేశ్వరరావు, వీరేందర్, వెంకటేశ్వరరావు, మురళి తదితరులు అందరూ దగ్గర ఉండి అతిధులకు స్వాగతం పలికారు.











